ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ 19-7-2025 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఉత్తరాఖండ్ ప్రభుత్వం రుద్రపూర్ లో నిర్మిస్తున్న 1, 271 కోట్ల రూపాయల విలువ గల వివిధ కార్యక్రమాలకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఈరోజు శంకుస్థాపన చేశారు.

2. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అస్విని వైష్ణవ్ చెప్పారు.

3. మాదకద్రవ్యాల నుంచి మన దేశాన్ని విముక్తి చేసేందుకు చేపట్టిన ప్రచార కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని కేంద్ర యువజన వ్యవహారాలు , క్రీడా శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ పిలుపునిచ్చారు.

4. కేరళ, మాహే, పశ్చిమ రాజస్థాన్ లలో అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది.

**SHAH UTTARAKHAND**

ఉత్తరాఖండ్ ప్రభుత్వం రుద్రపూర్ లో నిర్మిస్తున్న 1, 271 కోట్ల రూపాయల విలువ గల వివిధ కార్యక్రమాలకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఈరోజు శంకుస్థాపన చేశారు. రుద్రపూర్ లో నిర్వహించిన ఉత్తరాఖండ్ ఇన్వెస్టెంట్ మెంట్ ఫెస్టివల్ 2025 లో పాల్గొన్న పెట్టుబడిదారులు, వ్యవస్థాపకులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి

మాట్లాడుతూ అమిత్ షా... చిన్న రాష్ట్రాలు అభివృద్ధి చెందకపోతే దేశం అభివృద్ధి సాధ్యం కాదని, అందుకుగాను కేంద్ర ప్రభుత్వం చిన్న, తూర్పు రాష్ట్రాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు.

**బైట్ ... అమిత్ షా**

పారిశ్రామిక అభివృద్ధి, పర్యావరణాల మధ్య సమతుల్యతను ఏర్పాటు చేసిందుకు గాను ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామిని అమిత్ షా అభినందించారు.

**NSD**

## KAZIPET-RAIL MANUFACTURING UNIT

తెలంగాణ లోని కాజీపేట రైల్వే కోచ్ పరిశ్రమ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజల చిరకాల కోరిక అని.. దానిని ప్రధానమంత్రి నరేంద్రమోదీ నెరవేర్చారని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ , రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ పనులను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని అధికారులు కేంద్ర మంత్రులకు వివరించారు. కాజీపేటలో మెగా రైల్వే కోచ్ ఫ్యాక్టరీని కేంద్ర ప్రభుత్వం నిర్మిస్తోందని, నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయన్నారు. 2026 సంవత్సరంలో కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో ఉత్పత్తి ప్రారంభం అవుతుందని , అలాగే ఇక్కడి నుంచి 150 లోకోమోటివ్‌లు కూడా ఎగుమతి అవుతాయన్నారు. ఈ కోచ్ ఫ్యాక్టరీలో మెట్రో రైలు కోచ్‌లు కూడా తయారవుతాయని అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు.

**బైట్ ... అశ్వినీ వైష్ణవ్**

40 ఏళ్ల పోరాటానికి ఫలితంగా కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ మనకు లభించిందని కేంద్ర బొగ్గుశాఖ మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో 40 రైల్వే స్టేషన్లను ఆధునికీకరిస్తున్నామన్నారు. వరంగల్‌లో ఇప్పటికే విమానాశ్రయ నిర్మాణం పూర్తి కావాల్సి ఉందని, ఎయిర్‌పోర్టు నిర్మాణానికి భూమిని ఇవ్వాలని గత ప్రభుత్వాన్ని అడిగామని , భూసేకరణ గురించి ఈ ప్రభుత్వాన్ని కూడా అడుగుతున్నామని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

**బైట్ ... కిషన్ రెడ్డి**

NSD/పిటిసి, డెస్క్

**NEW TELANGANA - MIB- IIT**

వికసిత్ భారత్ సాధించడానికి అవసరమైన సాంకేతిక వేగంగా అభివృద్ధి చెందుతోందని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. ఈ ఉదయం IIT-హైదరాబాద్‌లో జరిగిన స్నాతకోత్సవంలో భారతదేశం సాంకేతిక భవిష్యత్తును గురించి మాట్లాడుతూ... విద్యార్థులు ప్రపంచ స్థాయి సాంకేతిక ఉత్పత్తులను రూపొందించాలని ఆయన కోరారు. ఈ సంవత్సరం భారతదేశంలో బిఆరు సెమి కండక్టర్ ప్లాంట్లు నిర్మాణ దశలో ఉన్నాయని, మన దేశం మొట్ట మొదటి స్వదేశీ సెమీకండక్టర్ చిప్‌ను ప్రారంభిస్తోందని వైష్ణవ్ ప్రకటించారు. రైల్వే సంస్కరణల గురించి మాట్లాడుతూ మంత్రి చెన్నైలో తయారు చేయబడుతున్న వందే భారత్ వెర్షన్ – 3 తో పాటు , 2027లో మొదటి బుల్లెట్ రైలు ప్రారంభించబడుతుందని అన్నారు. 2047 నాటికి భారతదేశం రెండు అగ్ర ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా తన స్థానాన్ని దక్కించుకుంటుందని వైష్ణవ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

NSD

**ప్రత్యేక రైలు:**

రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, కేంద్ర బొగ్గు గనులు శాఖ మంత్రి కిషన్ రెడ్డి కాచిగూడ - జోద్ పూర్ కొత్త ఎక్స్ ప్రెస్ రైలును జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ... దీర్ఘకాలంగా ఉన్న డిమాండు మేరకు జోద్ పూర్ రైలు సాకారం కావటంలో స్థానిక ప్రజాప్రతినిధుల చొరవ ఎంతో ఉందన్నారు. అహ్మదాబాద్ రైల్వేస్టేషన్ పనులు పూర్తయ్యాక మరో రైల్వే లైన్ ను ప్రారంభించనున్నట్లు కూడా వైష్ణవ్ చెప్పారు. దేశ వ్యాప్తంగా రైల్వే ప్రాజెక్టులు వేగంగా పురోగమిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ... సికింద్రాబాద్ పునరాభివృద్ధి పూర్తయి వచ్చే ఏడాది ప్రారంభించుకోనున్నట్లు చెప్పారు. తెలంగాణకు రైల్వే నెట్ వర్క్ లో దీర్ఘ కాలంగా జారిగిన అన్యాయాన్ని పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటోందని చెప్పారు. తెలంగాణ, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ మీదుగా రాజస్థాన్ లోని జోద్ పూర్ కు వెళ్ళే రైలు రావటం ప్రయాణీకులకు సదుపాయం మెరుగుపడుతుందన్నారు.

MSL

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని Updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ airnews_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel కి సబ్ స్క్రైబ్ చేయండి.

**UP- YOUTH SPIRITUAL SUMMIT**

2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే లక్ష్యాన్ని నెరవేర్చడానికి , భారతదేశంలోని యువతను మాదకద్రవ్య రహితంగా మార్చడం అవసరమని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ అన్నారు. ఈరోజు వారణాసిలో జరిగిన 'యువత ఆధ్యాత్మిక శిఖరాగ్ర సమావేశం' ప్రారంభ సమావేశంలో ప్రసంగిస్తూ, ప్రతి ఒక్కరూ దేశ నిర్మాణంలో సహకరించాలని కేంద్ర మంత్రి విజ్ఞప్తి చేశారు.

(S/B)

యువతకు సాధికారత కల్పించద ద్వారా దేశ నిర్మాణంలో వారి భాగస్వామ్యాన్ని సుస్థిరం చేస్తున్నామని ఆయన అన్నారు. సమాజంలోని ప్రజలందరూ మాదకద్రవ్య రహిత భారత ప్రచారంలో భాగస్వామ్యం వహించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా , కేంద్ర

సామాజిక న్యాయం సాధికారత మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్ మాట్లాడుతూ ... యువతను మాదకద్రవ్యాల నుండి కాపాడటానికి ప్రభుత్వం వివిధ పథకాలను అమలు చేస్తోందని అన్నారు.

NSD

## GOYAL TRADE DEAL

భారతదేశం, నాలుగు దేశాల యూరోపియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేన్ EFTA మధ్య స్వేచ్ఛా, వాణిజ్య ఒప్పందం అక్టోబర్ 1 నుంచి అమలు చేయబడుతుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. వికసిత్ భారత్ పై ప్రపంచ వ్యాప్త ప్రభావాన్ని సృష్టించేందుకు అసోచాం నిర్వహించిన సమావేశంలో మంత్రి ఈ విషయం తెలియజేశారు. నాలుగు దేశాలు స్వేచ్ఛా, వాణిజ్య ఒప్పందాన్ని ఆమోదించాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... భారతదేశ ప్రయోజనాల కోసం వివిధ దేశాలు పని చేసినప్పుడు మాత్రమే మన దేశం ఆ దేశాలతో అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకుంటున్నాయని పునరుద్ఘాటించారు.

బైట్ ... గోయల్

**NSD**

**KERALA-IIT-PRADHAN**

2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందని, దీనికి ప్రతి పౌరునికి భాగస్వామ్యం ఉందని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. కేరళ లోని ఐఐటి పాలక్కాడ్ 7వ స్నాతకోత్సవంలో ఆయన మాట్లాడుతూ... రవాణ, గృహ నిర్మాణం, వైద్య సౌకర్యాలు, వ్యవసాయం వంటి వివిధ రంగాల్లో ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల నిర్మాణానికి విద్యార్థులు ముందుండాలని కోరారు.

**సౌండ్ బైట్ ... ధర్మేంద్ర ప్రధాన్**

NSD

**DAY. IMD WEATHER**

కేరళ, మాహే, పశ్చిమ రాజస్థాన్ లలో అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. రానున్న 3 రోజుల పాటు కొంకణ్, గోవా, కర్ణాటక లలోని వివిధ ప్రాంతాలలో కూడా అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆ శాఖ తెలిపింది. ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తర్ ప్రదేశ్ లలో కూడా ఇదే పరిస్థితి నెలకొంటుందని తెలియజేసింది. ఉత్తర రాజస్థాన్ ప్రాంతంలో అతి భారీ వర్షాలు కురుస్తున్న నేపధ్యంలో రెడ్ అలర్ట్ జారీ చేశామని వాతావరణ శాఖ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ జెనామని ఆకాశవాణికి తెలియజేశారు.

**NSD**

**KERALA RAIN ALERT:**

కాగా, కేరళలో భారీ వర్షాలు కురుస్తాయని తెలియచేస్తూ కాసరగోడ్ , కన్నూర్, వయనాడ్, కోజికోడ్, మలప్పురం లలో భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. జూలై 23 వరకు కేరళ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కొనసాగే అవకాశం ఉంది. రేపు కాసరగోడ్ , కన్నూర్‌లలో రెడ్ అలర్ట్ కొనసాగుతుండగా, ఏడు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

NSD

**CLOSING**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి ఉదయం 7 గంటల 05 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

**SANJIO EP-II 19/07/25**

**SHAH UTTARAKHAND**

Union Home Minister Amit Shah today inaugurated and laid foundation stone of various works of the Uttarakhand government worth 1271 crore rupees in Rudrapur. Mr Shah interacted with investors and entrepreneurs from across the country at the Uttarakhand Investment Festival - 2025 organised at Rudrapur, Uttarakhand. A addressed people on this occasion, the Union Minister said that the country cannot develop

unless small states like Uttarakhand can progress, so the central government has paid special attention to the development of small states and eastern states.

**BYTE - AMIT SHAH**

Mr Shah appreciating the Chief Minister of the state Pushkar Singh Dhami said that he has established a balance between industrial development and environment. The Union Minister also said that Mr Dhami has chalked out the overall development of Uttarakhand with transparency in policies, speed in implementation and foresight in vision. Mr Shah said that today with the investment of one lakh crore rupees in Uttarakhand, more than 81 thousand jobs have been created.

**<<<>>> Sakshi Singh/Dehradun/email/NET/1626**

**SANJIO::RZ EP-I 19/07/25**

**KAZIPET-RAIL MANUFACTURING UNIT**

Railways Minister Aswini Vaishnaw today said the Rail Manufacturing Unit at Kazipet will commence manufacturing by next year. After reviewing the progress of the unit, along with Union Coal Mines Minister G Kishan Reddy, the minister said the civil works will be completed by the end of this year and Rail Engines, Coaches, Wagons and Metro rail coaches can be manufactured at the unit in phased manner, positioning it as one of the largest railway manufacturing units in the country.

The minister underscored that the Kazipet unit will play a crucial role in strengthening India’s rail infrastructure and driving the country's economic progress. Stating that all rail projects in Telangana are progressing at a good pace, he credited Prime Minister Modi for realizing the long- cherished dream of setting up a coach factory in Kazipet.

**<><><> MS LAKSHMI/ HYDERABAD/ MAIL/ 1701 HRS.**

**SANJIO::RZ EP-I 19/07/2025**

**FUR REV GOYAL TRADE DEAL**

Union Minister of Commerce and Industry, Piyush Goyal, today said the Free Trade Agreement between India and the four-nation European bloc 'European Free Trade Association' (EFTA) will be implemented from 1st October. The Union Minister said this addressing the session, organised by ASSOCHAM on Creating Global Impact Towards Viksit Bharat. **Mr Goyal said that all the four countries have ratified the Free Trade Agreement and lodged their documents with the repository in Norway.**

**BYTE - PIYUSH GOYAL**

**India and EFTA had signed the Trade and Economic Partnership Agreement (TEPA) on 10th March last year.** The European Free Trade Association (EFTA) members are Iceland, Liechtenstein, Norway, and Switzerland. The bloc has committed an investment of 100 billion dollars of which 50 billion dollars will be invested within 10 years after the implementation of the agreement and another 50 billion dollars in the next five years. It will facilitate the creation of one million direct jobs in India.

The Minister reiterated that India will enter into international trade agreements only if they serve the country's interests. India always keeps the country's interest first. Mr Goyal said India always keeps the country's interest first.

**BYTE - PIYUSH GOYAL**

Speaking to an audience of industry leaders and entrepreneurs, the Minister stressed the importance of mindset change within the Micro, Small, and Medium Enterprises (MSME) sector. He called for a shift towards collective growth and mutual support between small and large firms. The Minister urged MSME stakeholders to actively inform the government about non-tariff barriers that are affecting their businesses.

Mr Goyal appealed to support each other and be 'Vocal for Local'. He also emphasised the importance of Micro, Small, and Medium Enterprises (MSMEs), focusing on research, innovation, quality, and scaling up to compete globally.

The event was part of a broader dialogue series focused on India's growth vision for Viksit Bharat-a developed India by 2047.

**<><><> ANAND/ BHAVANA GOKHALE/ MUMBAI/ MAIL /NET / 1808**

**KERALA-IIT-PRADHAN**

Union Minister of Education Dharmendra Pradhan today said that India is destined to become a developed country by 2047, and every citizen has a role to play in achieving this goal. He was speaking at the 7th convocation ceremony of IIT Palakkad in Kerala. The Minister urged the students to take the lead in building world-class infrastructure across various sectors, including transport, housing, medical facilities, and agriculture. Highlighting India's growing presence in the global digital space, Mr. Pradhan said that Prime Minister Narendra Modi envisions an inclusive and ethical digital public infrastructure across the country. He also

emphasized the need for technological self-reliance and the importance of modern technology in agriculture. A total of 328 students received their certificates from the Minister during the ceremony. Mr. Pradhan said that IIT Palakkad is on the right path and is committed to contributing towards the vision of Viksit Bharat.

**<>Anila Balakrishnan/Thiruvananthapuram/MAIL/1246 HRS.**

**GAURAV DP-I 19.07.2025**

**DAY. IMD WEATHER**

The India Meteorological Department (IMD) has forecast extremely heavy rainfall at isolated places over Kerala, Mahe and West Rajasthan today. IMD said that heavy to very heavy rainfall is also expected at various parts of Konkan, Goa and Karnataka for the next three days. Similar conditions are also going to prevail over Uttarakhand, Himachal Pradesh and West Uttar Pradesh. Speaking exclusively to Akashvani News, Senior IMD Scientist Dr. RK Jenamani said that red alert for extremely heavy rainfall has been issued for Northwest Rajasthan today.

**(S/B - JENAMANI IN GNR MAIL)**

**<><><>VISHNU/AMAN/1303 HRS**